నీటిని వృథా చేయవద్దు...

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం నరవ గ్రామంలో నీటి పొదుపుపై అవగాహన, చైతన్య కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. గంట్యాడ కెజిబివి పాఠశాల, నరవ జ్యోతి భా పూలే పాఠశాల విద్యార్థులకు జిల్లా గ్రామీణ నీటిసరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆర్ డబ్ల్యు ఎస్ పర్యవేక్షక ఇంజనీర్ బి ఉమాశంకర్ నీటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ నీటిసరఫరా విభాగం సిబ్బంది నీటి ఆవశ్యకతను విద్యార్థుల కు తెలిపారు. వేసవి వేడిమి తీవ్రత దృష్ట్యా జీవాధారమైన నీటి ని పొదుపుగా వాడాలని సూచించారు..భూగర్భ జలాల పెంపుదలలో ఇంకుడు గుంతల ప్రాముఖ్యత తెలిపారు. కార్యక్రమంలో జల్ జీవన్ మిషన్. డిపిఎంయయు ప్రతినిధులు రాఘవ, లక్ష్మణ్, విజయ్‌తో పాటు స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ కెవై నాయుడు,కెజిబివి ప్రత్యేకాధికారి అల్లు జ్యోతి,ఉపాధ్యాయులు, స్వచ్ఛభారత్ కన్సల్టెంట్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించండి

బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలో 13వ వార్డు మహారాణి పేట లో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబినాయన గడప గడపకి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ బొట్ట.తిరుపతమ్మ ,మాజీ కౌన్సిలర్ గొర్లి.అంకుల్ ,వార్డ్ ఇంచార్జ్ బొట్ట.శివ, పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు, జనసేన పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి బాబు.పాలూరు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు ,విజయనగరం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి.సాయిరమేష్ గారు,బొబ్బిలి పట్టణ మహిళా అధ్యక్షురాలు బర్లి.శ్రీదేవి ,జనసేన పార్టీ నాయకులు లంక.రమేష్ ,పెద్దింటి మనోజ్ ,మండలపార్టీ అధ్యక్షులు సంచాన.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గురువారం ప్రారంభించారు. మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గాల మ్యాప్‌లను పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు అందించేందుకు ఈ మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అందిన ఫిర్యాదులను కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా, దానిపై విచారణ చేయించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన దగ్గరనుంచి నేటివరకు వివిధ మార్గాల్లో 280 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో 276 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నా మని తెలిపారు. సివిజిల్ ద్వారా 121, కాల్ సెంటర్‌కు 41, ఎన్‌జిఎస్‌పి పోర్టల్ ద్వారా 66, మీడియా ద్వారా 50, సోషల్ మీడియా ద్వారా 2 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు కోటి రూపాయల విలువైన నగదు, మద్యం, వివిధ రకాల వస్తువులను సీజ్‌చేసినట్లు చెప్పారు. దీనిలో రూ.11.20 లక్షల నగదు, రూ.35.03 లక్షల విలువైన మద్యం, రూ.20.83 విలువైన డ్రగ్స్, రూ.2లక్షల విలువైన ఆభరణాలు, రూ.30.02 లక్షల విలువైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. ఇప్పటివరకు 15 మంది వలంటీర్లను తొలగించామని, ఇద్దరిపై కేసులు నమోదు చేశామని, ఇద్దరు రేషన్ డీలర్లపైనా కేసులు పెట్టామని, ఇద్దరు రేషన్ డీలర్లను తొలగించామని, రాజకీయ పార్టీలపై ఇప్పటివరకు 11కేసులు నమోదు చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, సిపిఓ పి.బాలాజీ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్

ఎన్నికల కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సందర్శించారు. వివిధ విభాగాల వద్దకు వెళ్లి, ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, తీసుకున్నచర్యలపై ఆరా తీశారు. అధికారులతో చర్చించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇతర అధికారులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ గా డివిఎల్ దేవి

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ (2024-25) అధ్యక్షురాలుగా డి.వి.ఎల్. దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన న్యాయవాదుల సమావేశంలో సీనియర్ న్యాయవాది దేవిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బార్ అసోషియేషన్ తెలిపింది. గత కొద్దిరోజులుగా సీనియర్ న్యాయవాదుల మధ్య తీవ్ర పోటి నెలకొంది. దేవికి ఎక్కువ మంది న్యాయవాదుల మద్దతు రావడంతో ఏకగ్రీవం చేసారు. వైస్ ప్రెసిడెంట్‌గా కె. అచ్చిబాబు, కార్యదర్శిగా డి.శ్రీనివాస్, ఉప కార్యదర్శిగా గవర కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బోజంకి సన్యాసిరావు, మల్ల రాము, జి.పి. లత, కృష్ణం నాయుడు, సిహెచ్.సతీశ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

పాత బొబ్బిలి వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శిపై కమిషనర్ ఫైర్

విశాలాంధ్ర-బొబ్బిలి: విధుల్లో నిర్లక్ష్య వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ కె. వి. ఎస్. సత్యనారాయణ, పర్యావరణ ఇంజనీరు యు. సోమేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు ఎమినిటీ సెక్రటరీలతో పాత బొబ్బిలి సచివాలయ పరిధిలో విస్తృత స్థాయి పర్యటన నిర్వహించారు. పాత బొబ్బిలి సచివాలయ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ, కాలువల నిర్వహణ, పారిశుధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించి వాటిని నిర్వర్తించవలసిన వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ పూర్తిగా విఫలమైనారని, గతములో వార్డు పర్యటనలో తెలియజేసిన పారిశుధ్య పనులు ఏవి సక్రమంగా జరుగుటలేదని గుర్తించి వారి యొక్క ప్రవర్తన పట్ల ఆగ్రహించి వారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. అధికారుల ఆదే శాలు పాటించ కుండా ఎవరైనా సిబ్బంది విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నట్లయితే వారు శాఖపరమైన చర్యలు తప్పక ఎదుర్కొం టారని తీవ్రంగా హెచ్చరించారు.

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులనే గెలిపించాలి

మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ నడిపిల్లి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 49వ డివిజన్ గాజులరేగపరిధిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. స్థానికులు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. అడుగడుగునా ప్రజలు నీరాజనం పట్టారు. అభివృద్ధి ప్రదాతకు వందనం అంటూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులనే గెలిపించాలని తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా పయనించేందుకు అవకాశం ఉంటుందని ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామికి అవకాశాన్ని ఇస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో కోలగట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచారన్నారు. అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసారన్నారు. తాగునీటి సమస్య లేకుండా రోజు విడిచి రోజు నీటి పంపిణీ జరిగే విధంగా ప్రణాళిక బద్ధంగా కృషి చేశారన్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు నగర సుందరీకరణకు పాటుపడడం వల్ల నగరం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనించిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఓటు ద్వారా ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మన్యాల కృష్ణ, 50వ డివిజన్ కార్పొరేటర్ పట్టా ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు కణుగుల రాజా, వైసిపి నగర ప్రధాన కార్యదర్శి జామాన శ్రీనివాసరావు,జమ్ము మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

6న నెల్లిమర్లలో పవన్ కళ్యాణ్ పర్యటన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నెల్లిమర్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి గెలుపే లక్ష్యంగా ఈనెల 6వ తేది శనివారం సాయంత్రం 4 గంటలకు నెల్లిమర్ల రామతీర్థాలు జంక్షన్ వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని జనసేన నియోజకవర్గ నేత వబ్బిన సన్యాసినాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభలో ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట కొత్తవలస, జామి మండలాలకు చెందిన కూటమి పార్టీల శ్రేణులు, నాయకులు పాల్గొని విజయవంతం చెయ్యాలని జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు కోరారు.

వైసిపి నుంచి టిడిపి లోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు: టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా గురువారం దత్తి గ్రామానికి చెందిన సర్పంచ్ తలారి వరహాలమ్మ, ఉప సర్పంచ్ సారికి బాబాజీ నాయుడు, మాజీ సర్పంచ్ బోడసింగి హేమలత, మాజీ ఎంపీటీసీ బోడసింగి సింహాచలం, బోడసింగి సత్తిబాబు, తలారి రామస్వామి మాస్టారు తో పాటు సుమారు 200 కుటుంబాలు టిడిపిలో చేరారని తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందాలి అంటే జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి బెజవాడ బంగారు నాయుడు, ఎంపీటీసీ వంగపండు కృష్ణమూర్తి నాయుడు, మజ్జి మహేష్, జనసేన నాయకులు, ఇంగిలాపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-డెంకాడ: వడగాల్పులు,వేసవి తాపం దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు ఆధ్వర్యంలో సాయి కృష్ణ రైతు మిత్ర గ్రూప్, డెంకాడ సత్యరాజ్ ఎంటర్ప్రైజెస్ మోపడ ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ వారి ఆదేశాల మేరకు చలివేంద్రాలు ఏర్పాటు జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు మాట్లాడుతూ చలివేంద్రాన్ని రైతులు, ప్రజలు వినియోగిం చుకుంటారని తెలియజేశారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ నాగభూషణరావు మండల వ్యవసాయ అధికారిని పి నిర్మల గ్రామ వ్యవసాయ సహాయకురాలు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఆర్మిడ్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్

విశాలాంధ్ర-వంగర: వంగర, రేగిడి మండలాల్లో గల సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో సెంట్రల్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గురువారం వంగర, రేగిడి మండ లాల్లో గల అరసాడ, కొండవలస, కాగితాపల్లి గ్రామాల్లో ఉదయం సెంట్రల్ ఆర్మిడ్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్ జరిపించారు. అనంతరం ట్రైనీ డీఎస్పీ మహేంద్ర, రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావులు కొండ వలస, కాగితపల్లి, అరసాడ సమస్యాత్మక, అతి సమస్యాత్మకగ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడానికి ఎటు వంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకొంటామని అక్కడ గ్రామాల్లో ఓటర్లకు వివరించారు. అరసాడ, కాగితా పల్లి, కొండవలస గ్రామాల్లో ప్రధాన తదితర వీధుల్లో ఫ్లాగ్‌మార్చ్ జరిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ట్రైనీ డీఎస్పీ మహేంద్ర, సిఐ శ్రీనివాస్, వంగర, రేగిడి ఎస్ఐ లు జనార్థనరావు ,శ్రీనివాసరావు సెంట్రల్ ఆర్మిడ్ పోలీసులు పాల్గొన్నారు.

'మహిళా మేలుకో' కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం 32, 33, 34వ డివిజన్ లలో "మహిళా మేలుకో" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కి మీరంతా మద్దతు తెలిపి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది శమంతకమణి, అవనాపు భార్గవి, మరిపిన పద్మలత, సుంకరి సునీత, గొండేలా దుర్గాప్రసన్న, సియ్యదూల ఝాన్సీ, కోరాడ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా లట్టాల పవన్ కుమార్ నియామకం

విశాలాంధ్ర-వేపాడ : వేపాడ మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా వల్లంపూడి గ్రామానికి చెందిన లట్టాల పవన్ కుమార్‌ను ఆ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షు లైన గురువారం నియమించారు. ఈ సందర్భంగా లట్టాల పవన్ కుమార్ తనను మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు గాను బిజెపి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేష్ మరియు విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్ ఆర్.కే ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పార్టీ పురోభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అలాగే ఉమ్మడి పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

జనసేనలోకి ఉప్పెనలా చేరికలు

15 పంచాయతీలు నాయకుల జనసేన తీర్థం

విశాలాంధ్ర-భోగాపురం: వైసిపి రాక్షస పాలనను అంతమొందించాలని నెల్లిమర్ల కూటమి అభ్యర్థి లోకం మాధవి అన్నారు. అధికార వైసీపీ పార్టీ నుండి 15 పంచాయతీలకు చెందిన ఎంపీటీసీలు, సిట్టింగ్ సర్పంచ్లు, వార్డ్ మెంబెర్లు ,మాజీ సర్పంచ్లు జడ్పీటీసీ, వైసీపీ సీనియర్ నాయకులు గురువారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 15 పంచాయతీల నుంచి వైసిపి నాయకులు జనసేనలో చేరడం ఆనందంగా ఉందని, వీరి రాకతో జనసేన పార్టీ మరింత పుంజుకుందని అన్నారు. ఒక మంచి కార్యం కోసం వచ్చిన అందరి నాయకులకు తను సాదర స్వాగతం తెలియజేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంను అభివృద్ధి బాటలో పెట్టేలా, చదువుకున్న యువతకి ఉపాధి కల్పించేలా, రైతన్నకి మత్స్యకారులకి అండగా నిలబడేలా అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని తెలియజేశారు. డెంకాడ మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ కంది సూర్య నారాయణ, అక్కివరం సర్పంచ్ కంది కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ,మహంతి నరసినాయుడు, పూసపాటిరేగ మాజీ ప్రెసిడెంట్ కలిశెట్టి రమేష్, మహంతి చిన్నం నాయుడు మహంతి ప్రభాకర్ రావు, గోవిందపురం సర్పంచి బాల రామలక్ష్మి, అప్పలరాజు, పూసపాటిరేగ మండల యువ నాయకుడు మహంతి శివ, కోప్పెర్ల వైసీపీ యూత్ ప్రెసిడెంట్ సంకబత్తుల సత్తి బాబు, కోప్పెర్ల సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఇంకా చాలాగ్రామాల నాయకులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలయాలను సందర్శించిన యువనేత గొంప క్రిష్ణ



విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట నియోజకవర్గం యువనేత గొంప క్రిష్ణ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్.కోట, రాజీపేట, కొట్టాం గ్రామంలోని పలు ఆలయాలను గురువారం సందర్శించారు. కొట్టాం గ్రామంలో శ్రీకోటమ్మ తల్లి అమ్మవారి ఆలయం, రాజీపేట గ్రామంలో గాయత్రీ మాత ఆలయం, శృంగవరపుకోటలోని శ్రీ దారగంగమ్మతల్లి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ శుక్రవారం నుంచి ప్రచారం మొదలు పెడుతున్నామని అన్నారు. మొదటిగా వేపాడ మండలం లోని సంజీవమెట్ట, వావిలాపాడు, చామలాదేవి అగరహారం, నల్లబిల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నట్టు గొంప క్రిష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లగుడు రవి కుమార్, గొరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్,రెడ్డి పైడి బాబు,గుమ్మడి భారతి,ఇప్పాక త్రివేణి(జామి మేజర్ పంచాయతి మాజీ సర్పంచ్) జుత్తాడ రామసత్యం (మండల పార్టీ సెక్రటరీ), ఆడారి రమేష్(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), గనివాడ సన్యాసి నాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు(వసి మాజీ సర్పంచ్), పాపులమ్మ ఉగ్గిన (అప్పన్నదొరపాళెం మాజీ సర్పంచ్),మంచిన అప్పలసూరి (ఆకుల సీతమ్మపేట మాజీ సర్పంచ్), సరికి రమణ(అతవ మాజీ సర్పంచ్), మండా త్రినాథ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు- ఎస్ కోట), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు-ఎస్.కోట), సేనాపతి గణేష్ (ఐటీడీపీ అధ్యక్షులు- వేపాడ), ఇందుకూరి శ్రీనిరాజు (రాజీపేట సీనియర్ నాయకులు), అక్కునాయుడు శృంగవరపుకోట నియోజకవర్గంలోని మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటిముంగిటకే పింఛన్లు అందించిన సచివాలయ సిబ్బంది

80 శాతం వరకు పింఛన్లు పంపిణీ జరిగిన వైనం

బుధరాయవలసలో మొరాయించిన సర్వర్ - నిరీక్షించిన వృద్దులు



విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలంలో గల 18 సచివాలయాలు పరిధిలో సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగింది.అన్ని సచివాలయం పరిధిలో 80 శాతం వరకు పింఛన్లు పంపిణీ చేయటం జరిగింది. సచివాలయంవున్న గ్రామంలో లబ్దిదారులుకు సచివాలయంలో పింఛన్లు పంపిణీ చేయగా, సచివాలయం పరిధిలో వున్న మిగతా పంచాయతీలు లబ్దిదారులుకు నేరుగా సచివాలయం సిబ్బంది ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేయటంతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. అయితే బుధరాయవలస సచివాలయం పరిధిలో 80 శాతం వరకు అన్ని రకాలు సామాజిక పింఛన్లు పంపిణీ చేసినప్పటికీ, గురువారం నాడు సిగ్నల్ సమస్య వలన సర్వర్ మొరాయించటంతో లబ్దిదారులు కొంతసేపు నిరీక్షించాల్సిన అవసరం నెలకొంది. మార్చి నెల వరకు ఇంటి ముంగిటకే గ్రామవాలంటీర్లు ద్వారా ఒకటవ తేదీకే పింఛన్లు అందినప్పటికీ, కేంద్ర ఎన్ని కలు సంఘం వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయ కూడదని నిభంధన అమలుచేసిన విషయం తెలిసిందే. అందు వల్ల పింఛన్లు పంపిణీలో జాప్యం జరిగింది. ఈ జాప్యం వల్ల పింఛన్లు పంపిణీలో గందరగోళం ఏర్పడుతుందని అందరూ బావించినప్పటికీ అందుకు భిన్నంగా సచివాలయం సిబ్బంది ఇంటిముంగిటకే సక్రమంగా అందించటంతో లబ్దిదారులు నుండి హర్షం వ్యక్తం అవుతుంది. అంతేకాక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, వికలాంగులకు కూడా నేరుగా సచివాలయం సిబ్బంది ఇంటికెళ్లి పింఛను పంపిణీచేశారు. పింఛను దారులుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సచి వాలయాలు వద్ద తాగునీరు, టెంటలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు మేరకు సచివాలయం సిబ్బంది ఏర్పాటు చేశారు.పండుటాకులుకు సక్రమంగా పింఛన్లు అందటంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఏది ఏమైనా మొదటి సారిగా సచివాలయం సిబ్బంది పింఛన్లు పంపిణీలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు.

చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం

మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చీపురుపల్లి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు గురువారం ఆయన చీపురుపల్లి నియోజకవర్గం లో ఎన్నికల శంఖారావాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం చీపురుపల్లి లొ వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చీపురుపల్లిలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు, చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు చీపురుపల్లి ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు ల ఇళ్లకు వెళ్లి ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కిమిడి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ సమకూర్చి తనను అసెంబ్లీకి భారీ మెజారిటీతో పంపించాలని ఆయన కోరారు. అలాగే ఈ ఎన్నికల సమయంలో నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రత్యర్థులకు ముచ్చమటలు పట్టించి టిడిపికి ఘన విజయాన్ని చేకూర్చాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరు అనేది కాకుండా దుందుడుకుగా వ్యవహరించకుండా అడ్డొచ్చిన వారిని పక్కకు నెట్టుకుంటూ సామ దాన దండోపాయాలు ఉపయోగిస్తూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీకి కంచుకోట లాంటిది అన్నారు. చీపురుపల్లిలో ఇప్పటివరకు జరిగిన తొమ్మిది సార్వత్రిక ఎన్నికల్లో ఆరు పర్యాయములు తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించింది అన్నారు. కేవలము మూడుసార్లు మాత్రమే కాంగ్రెస్ వైయస్సార్ కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తన అనుచర గణం రాష్ట్రవ్యాప్తంగా ఒక్క అంగుళం కూడా భూమిని మిగిల్చకుండా మింగేస్తూ భూభాకాసురులుగా ఖ్యాతిగాంచారని అన్నారు. వైసీపీకి చెందిన దుష్ట దుశ్చర్య ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పారేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కానుకగా ఇచ్చేందుకు ప్రజలు ఉర్రూత లూగుతున్నారన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తోటపల్లి కాలువలో కూడుకుపోయిన పిచ్చి మొక్కలు, కూడికలు తీసేందుకు అవసరమైన కేవలం మూడు కోట్ల రూపాయలను సేకరించలేకపోయిందని తద్వారా ఈ ప్రాంతంలో 500 కోట్ల రూపాయలు నష్టం రైతులకు సంభవించిందని ఆయన ఆరోపించారు. అలాగే తెలుగుదేశం పార్టీలో వ్యక్తులు ముఖ్యంకాదని పార్టీ నిర్ణయమే శిరోధార్యం అని అన్నారు ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశాల మేరకు నడుచుకోవాల్సి ఉంటుందని అన్నారు. కుటుంబ కలహాలు ఉన్నప్పటికీ అవి కొద్దిరోజులు మాత్రమే ఉంటాయని అవి అవి సమస్య పోతాయి అని ప్రతి ఒక్కరము కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు నడుం బిగిస్తామని ఆయన మరొకసారినొక్కివక్కాణించారు. టీడీపీ లో పలువురి చేరిక. చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు నివాసం వద్ద గద్దెని కలిసిన కిమిడి కళా వెంకట్రావు సమక్షంలో చీపురుపల్లికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు కరణం మురళీమోహన్రావు. గ్రామానికి చెందిన డి రవి తమ తమ కార్యకర్తల అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కిమిడి కళా వెంకట్రావు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గరివిడి గుర్ల చీపురుపల్లి, మెరక ముడి దాం మండలాల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు పైల బలరాం తాడ్డే సన్యాసినాయుడు విన్న సన్యాసినాయుడు ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, చనమల్ల మహేశ్వరరావు, బలగం వెంకట్రావు సారిపాక సురేష్. సేనాపతి శ్రీనివాసరావు, మహంతి అప్పలనాయుడు వలి రెడ్డి శ్రీరాములు నాయుడు మె గసాల రమేష్ రౌతు కాంతమ్మ రౌతు కామనాయుడు హారతి సాహూ సబ్బి కే త్రిమూర్తులు రాజు కరణం మురళీమోహన్రావు డి రవి. సోనియా తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత పాటించి పోలీస్ సిబ్బందికి సహకరించండి

డి.ఎస్.పి శ్రీనివాసరావు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారణకు సహకరించాలని మున్సిపాలిటీ లో గల పాత బొబ్బిలి జంక్షన్ వద్ద డి.ఎస్.పి పి. శ్రీనివాసరావు, వాహన చోదకులతో రహదారి భద్రత సూచనలు చేశారు . వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, రోడ్డు భద్రత నియమాలు అన్ని పాటించి రోడ్డు ప్రమాదాల బారి నుండి సంభవించే ప్రమాదాలను, మరణాలను అరికట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్.ఐ . వి. బలరామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య



విశాలాంధ్ర-పూసపాటి రేగ: మండలంలోని కొల్లాయి వలస గ్రామానికి చెందిన పైడితల్లి కుమారుడు సాడి రాజు(25) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న రాజు బుధవారం మధ్యాహ్నం ఇంట్లో తల్లి, తండ్రి ఎవరూ లేని సమయంలో ఇంటి తలుపులు గడియ పెట్టుకుని ఫ్యానుకు చీరతో ఉరివేసుకున్నాడు. నాలుగు గంటల సమయంలో పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన తల్లి తలుపులు రాకపోవడంతో స్థానికుల సహాయంతో తలుపులు తెరిచి ఫ్యాన్ కి వేలాడుతున్న కుమారుడు మృతదేహాన్ని కిందకి దించి సుందర పేట సిహెచ్‌సికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. స్థానిక ఎస్సై సన్యాసినాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బలవన్మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఓటర్ల ధృవీకరణ పూర్తిచేయాలి

విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర -విజయ నగరం అర్బన్ : క్లస్టర్ 3 మరియు 4 పరిధిలో గల ఓటర్లు వెరిఫికేషన్ పూర్తి చేయాలని విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోరారు. విజయనగరం నియోజ కవర్గం క్లస్టర్ 3 మరియు 4 పరిధిలో గల వార్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్పొరేటర్ అభ్యర్థులు, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లతో విజయనగరం శాసనసభ తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ చేయుట, కుటుంబ సాధికార సారధులు (%ఖూూ%) నియామకం పూర్తి చేయడం, 85 ఏళ్ళు దాటిన ఓటర్లను గుర్తించి వివరాలు సేకరించడం, డబుల్ ఎంట్రీ ఓటర్లు గుర్తించడం మరియు 18 - 24 సం.ల వయస్సు గల కొత్త ఓటర్లు గుర్తించి సదరు వివరాలు త్వరగా పార్టీ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు 3, 4 క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

ఉగాది సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు

ప్రోగ్రాం అధికారి జే శ్యాంసుందర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వ ర్యంలో ఉగాది సందర్భంగా విజయ నగరం, మన్యం జిల్లాలలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అధికారి జే శ్యాంసుందర్ తెలిపారు. దీనికి సంబంధించి ఫ్లెక్స్ బోర్డులను గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ఉగాది పండుగ సందర్భంగా మన గుడి కార్యక్రమంలో భాగంగా రాళ్లపల్లి రామ సుబ్బారావు చే పంచాంగ శ్రవణము అనంతరం ఉగాది పచ్చడి వితరణ, అదే విధంగా పార్వతీపురం మన్యం జిల్లాలో గరుగుబల్లి మండలం దళాయివలసలో పొందూరు సుధాకుమార్ చే పంచాంగ శ్రవణం కార్యక్రమం ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం జరుగును అని కావున విజయనగరం,మన్యం జిల్లాలో ఉన్న భక్తులంతా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు.

ఈ అమెరికా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంటి .?

ఎన్నికల ప్రచారంలో జోరందుకున్న కోళ్ళ వాగ్ధాటి

విశాలాంధ్ర-జామి: ఎంతో విద్యావం తుడు, అమెరికా నుంచి వచ్చాడని అంతా నమ్మి అందలమెక్కిస్తే ఆయన చేసిన అభివృద్ధి ఏంటో అందరికీ తెలిసి పోయిందని టీడీపీ ఎస్‌కోట అభ్యర్థి కోళ్ళ లలితకుమారి ఎద్దేవా చేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోళ్ళలలితకుమారి జామిలోని అప్పన్నపాలెం, మంగళవీధి, యాతపేట, బ్రాహ్మణ వీదులలో ఇంటింటి ప్రచారం చేసారు. అప్పన్న పాలెంలో జరిగిన ప్రచారంలో కోళ్ళ మాట్లాడుతూ తనకు ప్రతీ సారీ ఎంతో ఎక్కువ మెజారిటీ ఇచ్చే అప్పన్న పాలెం గ్రామస్థుల రుణం తీర్చుకుంటానని, తాను అధికారంలోకి రాగానే సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జామిలోని యాతపేటలో కోళ్ళకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా,తనను,ఎంపిగా శ్రీభరత్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే కడుబండిపై కోళ్ళ లలితకుమారి విమర్శల జోరు ఎక్కువ కావడంతో తెలుగు తమ్ముళ్ళలో ఉత్సాహం పెరిగింది. కార్యక్రమంలో స్థానిక నేతలు బండారు పెదబాబు, వర్రి రమణ,మాకిరెడ్డి శ్రీలక్ష్మి, దనియాల పైడిరాజు, రాయవరపు శంకర్, రాయవరపు శ్రీను, కొత్తలి శ్రీను, లోకవరపు అప్పారావుతో పాటు బీజేపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు చొక్కాకుల జగదీశ్వరి, జామి మండల మహిళా అధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు వర్మరాజుతోపాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

15 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ బివి మురళీధర్ ఆధ్వర్యంలో బాడంగి మండలం, రేజేరు గ్రామం లో అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు జరిపిన దాడులలో అదే గ్రామానికి చెందిన గొట్టాపు సత్యనారాయణ 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ దాడులులో ఎస్సైలు ఎస్సైలు ఎస్వీ .రామారావు, ఎల్.తిరుపతిరావు, హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోను బుట్టదాఖలా చేసిన కూటమి అభ్యర్థులను ఓడించండి

-ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: గతంలో 2014-2019 సంవత్సరాల మధ్య ఇదే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సాగించిందని, ఆ సమయంలో మ్యానిఫెస్టోలో 650 హామీలు ఇచ్చి నెరవేర్చకుండా బుట్టదాఖలా చేసిన కూటమి అభ్యర్థులను ఓడించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలం లోని గోపాలపల్లి, తలారి పంచాయతీ పరిధిలోని తలారి, చుక్కవానిపాలెం, ఉసిరి గ్రామాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను 99.5శాతం అందించామన్నారు. మంచి పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఈ ఐదు సంవత్సరాలు జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, అవినీతి రహిత పాలన ఒక జగనన్న పాలలోనే సాధ్యం అయ్యిందన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. దేశంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికలు రావడంతో మళ్లీ కల్లబొల్లి మాటలు చెబుతూ టిడిపి, జనసేన, బీజేపీ నేతలు వస్తారని.. వారికి మీరంతా దీటుగా సమాధానం చెప్పాలన్నారు. ఈ ఐదు సంవత్సరాలు మంచి జరిగిందనిపిస్తేనే ఓటు వేయండి అనే దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డేనని స్పష్టం చేశారు. కాబట్టి అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని ఓటువేసి గెలిపించాలని కోరారు.

వాలంటీర్లతో పెన్షన్ల పంపిణీకి అడ్డుపడ్డ దుర్మార్గులకు బుద్ధి చెప్పండి

వాలంటీర్లతో ఇంటికి పెన్షన్లు పంపిణీపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి అడ్డుకున్న దుర్మార్గులకు బుద్ధిచెప్పాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వీళ్ల దుర్మార్గం వల్ల వృద్ధులు, వితంతువులు వంటి వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఇక వైసీపీ 58 నెలల పాలనలో ఇళ్లకు నేరుగా వాలంటీర్లు వెళ్లి పింఛన్లు అందించలేదా..ఇప్పుడు టీడీపీ వారి నటన చూస్తుంటే ఏమనుకోవాలని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి రాష్ట్ర ఫోక్, కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, గోపాలపల్లి ఎంపీటీసీ గుమ్మడి సన్యాసప్పడు, మామిడిపల్లి సర్పంచ్ చిట్టిపోలు రమణ, గోపాలపల్లి నేత తగరంపూడి రమణ, ధర్మవరం ఎంపీటీసీ కనక మహాలక్ష్మి, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, జేసీఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్, వసి బంగారునాయుడు, తలారి సర్పంచ్ రంది అరుంధతి, ఎంపీటీసీ ఎం.దుర్గాప్రసాద్, గ్రామపెద్ద అనంత్, గోపాలపల్లి గణేష్, మోపాడ ఈశ్వర అప్పలనాయుడు, మోపాడ కోటి, సీతంపేట అప్పలసత్తి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తతతోనే ఆరోగ్యం

డా ఆర్.సామ్రాజ్య లక్ష్మి



విశాలాంధ్ర-జామి: ఎండలు తీవ్రంగా ఉండడంవలన, ప్రజలు అప్రమత్తంగా ఉండి, వడదెబ్బకు గురి కాకుండా,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యాధికారి డా. ఆర్.సామ్రాజ్యలక్ష్మి కోరారు. గురువారం ఉదయం జామి గ్రామంలో, ఆరోగ్య కార్యక్రమములో భాగంగా,వైద్యతనిఖీలు నిర్వహించి,ప్రత్యేకంగా వడదెబ్బపై సూచనలు చేశారు. చెమట పట్టకపోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగడం,మగత నిద్ర, ఫిట్స్ లేదా అపస్మారకస్థితి వంటివి వడదెబ్బ లక్షణాలని తెలిపారు. తీవ్రఉష్ణోగ్రత ఉన్న సమయంలో బయట తిరగకపోవడం,తేలికైన కాటన్ వస్త్రములు ధరించడం, తలపైటోపీ పెట్టుకోవడం, ఎక్కువగా ద్రవపదార్థాలను తీసుకోవడం మంచిదని అన్నారు. ఆరోగ్య కేంద్రాలలో ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు ప్రజలకు అందుబాటులో ఉంచామని అన్నారు. అత్యవసరమై బయటకు వెళ్లాల్సి వచ్చినట్లయితే విధిగా మంచి నీళ్లు ఉన్న సీసా,తలమీద టోపీ లేదా గొడుగు తీసుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయ పరిధిలో వృద్ధులకు పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో సచివాలయ పరిధిలో వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేపట్టారు. సెక్రటరీ హెల్పర్ అసిస్టెంట్ ఇరువురు కలిపి వారి వారి సచివాలయ పరిధిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాల పరిధిలో హెల్త్ సిబ్బందిని దగ్గర పెట్టుకొని ఎటువంటి ప్రజలకి ఇబ్బందులు రాకూడదని దృష్టిలో పెట్టుకొని ప్రతి పెన్సిల్దారుడు పెన్షన్ అందుకు ఉండేటట్టు సెక్రెటరీ కార్యక్రమం నిర్వహించారు 80 పెన్షన్లు పంపిణీ అయ్యాయని ఇంకొక 20 ఉన్నాయని అది మంచం మీద ఉన్నవాళ్లు సచివాలయం కి రాలేని వారికి పెన్షన్లు మాత్రమే మంజూరు ఇంకా చేయాలని మిగిలిన కూడా త్వరగా పూర్తి చేస్తామని సచివాలయ సిబ్బంది తెలిపారు.

సెంచూరియన్ విద్యార్థి తేజ వర్మకి పి.హెచ్ డి ప్రధానం

విశాలాంధ్ర -నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సిఎస్ఇ విభాగం విద్యార్థి గాధిరాజు తేజ వర్మ చేసిన పరిశోధన ట్రాన్స్‌ఫర్ లెర్నింగ్‌ని ఉపయోగించి మెరుగైన రొయ్యల గుర్తింపు మరియు వ్యాధి వర్గీకరణ అనే అంశానికి గాను పి.హెచ్ డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయనను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి అభినందించారు. డాక్టర్ ఎ.శ్రీకృష్ణ పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. దీనికి డాక్టర్ ఎం.మురళీ సహ పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

26 మద్యం బాటళ్ల తో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-వంగర : అక్రమంగా26 మద్యం బాటిళ్లను టు వీలర్ తో తరలిస్తున్న వ్యక్తి ని మద్దువలస జంక్షన్ లో పట్టుబడినట్లు ఎస్. ఐ జనార్ధనరావు తెలిపారు.గురువారం నాడు మద్దువలస సెంటర్ లో మోటార్ సైకిల్ తో ఈ 26 లిక్కర్ బాటిళ్ల ను తరలిస్తున్న ఆయన్ని పట్టుకొని,కేసు నమోదు చేసి,రిమాండ్ కుతర లించినట్లు ఆయన చెప్పారు.బండిని స్వాదీనం చేసుకొన్నారు.

మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర-బాడంగి: బొబ్బిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ వారు బాడంగి మండలం, రేజరు గ్రామం లో జరిపిన దాడులలో జి. సత్యనారాయణ వద్ద వున్న 15 మద్యం సీసలు పట్టుకున్నారు. ఈ దాడులలో ఇన్‌స్పెక్టర్ బి.వి మురళీధర్ సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్ వి..రామారావు ఎల్.తిరుపతిరావు మరియు సిబ్బంధి హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-నెల్లిమర్ల : పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత అని హెచ్ వి వేణుగోపాల్ అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం పర్యావరణం పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణం పరిరక్షణపై విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాతావరణాన్ని పరిరక్షించాలని కోరారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎన్జీసీ కోఆర్డినేటర్ పి సత్యప్రకాష్ పాల్గొన్నారు.

9నుంచి వసంత నవరాత్రులు



విశాలాంధ్ర -జామి: ఈనెల 9వతేదీనుంచి తొమ్మిది రోజులపాటు వసంత నవరాత్రులను నిర్వహిస్తున్నామని మండల సమరసత సేవా ఫౌండేషన్ సంయోజక్ మట్టా జనార్ధనరావు తెలిపారు. జామిలోని మాధవరాయ మెట్ట కాలనీలో ఉన్న సీతారామ ఆలయంలో వసంత నవరాత్రులను వైభవంగా నిరవ్హఇంచడం జరుగు తుందన్నారు. ఈమేరకు శుక్రవారం ఆలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా ధర్మ ప్రచారక్ భవానీ, మండల సహ సంయోజక్ రొబ్బి సూర్యారావు, కోటయ్య, పోలరాజు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణకు ర్యాండమైజేషన్

విశాలాంధ్ర -విజయనగరం: ఎన్నికల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే పిఓలు, ఎపిఓలకు ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలను కేటాయించారు. కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్‌లోని ఎన్ఐసి కార్యాలయంలో, కంప్యూటర్ ద్వారా గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా 2,152 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 2,152 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నియోజకవర్గాలను ఎంపిక చేశారు. వీరికి ఈనెల 13, 15 తేదీల్లో శిక్షణా కార్యక్రమాన్ని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనేం దుకు సుమారు 8,500 మంది అదనపు పోలింగ్ సిబ్బంది ని ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. ఎన్నికల విధులకు ఎంపికైన పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఈ నెల 15వ తేదీ లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారమ్ 12(ఏ) ద్వారా సంబంధిత తాశిల్దార్లకు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డియార్వో ఎస్డి అనిత, డిఐఓ నరేంద్ర, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జోరుగా పశువుల అక్రమ రవాణా

విశాలాంధ్ర -నెల్లిమర్ల: జిల్లాలో జోరుగా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు నిరోధించడం లేదని ఏపీ గో సంరక్షణ సైమైక్య రాష్ట్ర అధ్యక్షులు లోగిష రామకృష్ణ తెలిపారు. నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ లో గురువారం మధ్యాహ్నం జంతు సంక్షేమ చట్టాలపై శిక్షణా శిబిరానికి సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈనెల 7న విజయనగరంలోని యూత్ హాస్టల్ లో జంతు సంరక్షణ చట్టాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు చెప్పారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా, గో మాంసం రవాణా, అక్రమ సంతలపై అధికారులు చర్యలు చేపట్టడం లేదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఆర్ సత్యనారాయణ, చోళ్ల రాజకుమారి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందిని బదిలీలు చేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం : నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజపతినగరం తాసిల్దార్ కు గురువారం మెమొరాండం ఇవ్వడం జరిగింది. మద్యం షాపుల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు సేల్స్ మ్యాన్ ఒక నియోజకవర్గ పరిధి నుండి వేరొక నియోజకవర్గ పరిధిలోకి మార్చాలని ప్రతిచోట రాష్ట్రంలో జరిగేటట్టుగా బిజెపి కోరడమైందని ఎందుకంటే స్థానిక అధికార పార్టీ రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాలు కోసం ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి మద్యం అక్రమ దారి పట్టించి ఓటర్లకు అక్రమంగా మద్యం పంచే అవకాశం ఉన్నందున బిజెపి పార్టీ భావిస్తుందని ఈ నేపథ్యంలో వారిని బదిలీలు చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో బిజెపి కోర్ కమిటీ మెంబర్ అల్లూరి రామకృష్ణ రాజు నియోజకవర్గం కో కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ జిల్లా మహిళా విభాగం మండపాక భారతి గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం మాధవిని గెలిపిద్దాం

బిజెపి జనరల్ సెక్రటరీ పిన్నింటి వాసు

విశాలాంధ్ర-డెంకాడ: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో యువతరం అంతా మార్పు కోసమే ఉమ్మడి అభ్యర్థి లోకం నాగ మాధవిని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని బిజెపి జనరల్ సెక్రటరీ పిన్నింటి వాసు అన్నారు గురువారం విలేకరులతో మాట్లాడు తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి లోకం నాగ మాధవి మంచి విద్యావేత్త మరియు పారిశ్రామికవేత్త మంచి విజన్ కలిగిన నాయకురాలని మనం నెల పనులు నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం సహకారం డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా మరింత అభివృద్ధి పరచుకునే అవకాశం ఉంది కాబట్టి యువతరం అంత రాజకీయాలకు అతీతంగా ఆలోచించి తమ యొక్క విలువైన ఓటు ద్వారా మంచి మార్పు కి శ్రీకారం చుట్టాలని కోరారు.

మానసా దేవి ఆలయాన సందర్శించిన మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గంలో మొదటి రోజు ప్రచారంలో భాగంగా టీడీపీ - బీజేపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కిమిడి కళావెంకట రావు చీపురుపల్లి టీడీపీ జనసేన పార్టీల నాయకులను కలిసి అనంతరం పుర్రెయ్య వలస రామలింగాపురం మధ్యలో వెలసిన శ్రీ మానసాదేవి నాగశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎన్నింటి శ్రీను ఆలయ మర్యాదలతో కిమిడికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కిమిడికి ఆలయ సాంప్రదాయ ప్రకారం అమ్మవారి చిత్రపటంను అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు దన్నాన రామచంద్రుడు. పైల బలరాము, తాడే సన్యాసి నాయుడు వెన్నే సన్యాసినాయుడు. ఇజ్జురోతు రాంబాబు మహంతి అప్పలనాయుడు జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చింత చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం: చెడు వ్యసనాలకు బానిసై మనస్థాపము చెంది ఒక వ్యక్తి మృతి చెందాడని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తారాపురం గ్రామానికి చెందిన బెవర సత్యనారాయణ40 సం బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో బంధువులు సహాయంతో వెతికారు. గురువారం ఉదయం టీకాల లక్ష్మణ చెట్టు వెనుకనున్న పాత కల్లాల వద్ద చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు. మృతుడు సత్యనారాయణ కు భార్య మంగమ్మ, కుమారులు హేమంత్, కుమార్, హర్షవర్ధన్ లు కలరు. శవ పంచనామా కొరకు మృతదేహాన్ని బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి కోసమే కూటమికి మద్దతు పలికిన జేపీ

లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



విశాలాంధ్ర-జామి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం పేరుతో జరుగుతున్న సంక్షోభాన్ని గుర్తించి,రాష్ట్ర అభివృద్ధి కోసం త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ, తెలుగుదేశం,జనసేన పార్టీల కూటమికి డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ లోక్ సత్తాపార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలిపారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి తెలిపారు. గురువారం జామిలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని దివాల తీయించారని,యువతకు ఉపాధి అవకాశాలు లేవని,రైతులు సంక్షోభంలో కూరుకు పోయారని ఆరోపించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ భూహక్కుచట్టం తీసుకువచ్చి మరో సరికొత్త దోపిడీకి తెర తీశారని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు బిల్లులో ట్రూఅప్ ఛార్జీల మోత మోగించారని,ఇప్పుడు కొత్తగా ఓవర్ లోడ్ పేరుతో ప్రతి ఇంటికీ విద్యుత్తు శాఖ అధికారులు నోటీసులు పంపుతున్నారని అన్నారు. అర్హులైన వారికి తప్పకుండా సంక్షేమ పథకాలు ఇవ్వాలని అందులో తప్పు లేదని,అధికారం కోసం నచ్చినట్టు పథకాలు చేపట్టడానికి వీలులేదని,రాష్ట్రంలోని సహజ వనరులను ఇష్టం వచ్చినట్లు దోపిడీ చేసారని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేయలేదని,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రోజెక్టుకి తీరని అన్యాయం జరిగిందని, జగన్ పరిపాలన లో కళాకారులకు,క్రీడాకారులకి కూడా తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సుస్థిరమయిన అభివృద్ధి కాంక్షించే అనుభవం కలిగిన పార్టీలు, నాయకులు అవసరం ఉందని గుర్తించి డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మద్దతు నివ్వడాన్ని రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు అభినందించారని భీశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి గెలుపుని కోరుకుంటున్నట్లు తమకి కనిపిస్తోందని,రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా రాష్ట్రంలో ముఖ్యనియోజక వర్గాల్లో ప్రచారం చేస్తానని భీశెట్టి తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకుడు భీంపల్లి భాస్కర్ పాల్గొన్నారు.

కోడూరులో జయహో బీసీ

విశాలాంధ్ర -బాడంగి: విజయనగరం తెలుగుదేశం పార్లమెంటరీ బీసీ సాధికారత కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలో ఉన్న తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు వేల సంఖ్యల హాజరయ్యారు. బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పలనాయుడు బీసీ డిక్లరేషన్ ప్రజలకు చదివి వినిపించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే 4000 రూపాయలు పించను అందజేస్తామని, బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని, ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసే అర్హత కలిగిస్తామని పలు అంశాలను ప్రజలకు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మంనాయుడు మాట్లాడుతూ మాట తప్పను మరం తిప్పను అన్న పెద్దమనిషి నేడు మాట తప్పి కనీసం 50% కూడా మేనిఫెస్టో హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలను మోసం చేశాడని మళ్లీ ఏ మొహం పెట్టుకుని ఓట్ల అడగడానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ చేయాలంటే ఇస్తానని జాబ్ లెస్ క్యాలెండరు విడుదల చేశారని రైతులను మోసం చేశాడన్నారు. 200 రూపాయలు పింఛను 2000 రూపాయలు చేసిన చంద్రబాబు నాయుడు ఎక్కడ 3000 పింఛన్ ఇస్తానని దఫా ధపలుగా 250 రూపాయలు పెంచిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని ప్రశ్నించారు. బేబీ నాయన మాట్లాడుతూ ప్రజల జీవితాలతో ఆటలాడుతూ అధిక ధరకు మధ్యాహ్నం నమ్ముతూ నాణ్యతలేని మద్యం తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలుగింటి ఆడపడుచులు పుస్తెలు జగన్మోహన్ రెడ్డి తెంపుతున్నాడని విమర్శించారు. సుమారు 13 లక్షల కోట్ల రూపాయలు పింఛన్ డబ్బులను దారిమళ్లించి తమ గుత్తేదారులకు అప్పుచెప్పినారు. జగన్ పింఛన్ పంపిణీపై జగన్ నాటకం ఆడుతున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థకు వ్యతిరేకం కాదన్నారు. వాలంటీర్లు ఎన్నికలకు దూరంగా ఉండాలని తప్ప మరొక ఉద్దేశం టీడీపీకి లేదని తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు.

టిడిపిలో చేరికలు

కోడూరు రామచంద్రపురం గ్రామాలు పరిధిలో సుమారుగా 150 కుటుంబాలు వైకాపాని వీడి తెలుగుదేశం పార్టీలో బేబీ నాయన తెంటు లక్ష్మంనాయుడు సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం నాయకులు కండువలు వేసి పార్టీలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పలనాయుడు వారి కుటుంబ సభ్యులు ప్రోత్సాహం ఎంతో ఉందని ఈ సందర్భంగా బేబీ నాయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవిబాబు వైస్ ఎంపీపీ సింగరేణి భాస్కరరావు పార్టీ కార్యదర్శి సత్యం కొల్లి సత్యారావు, కొల్లి కురిమి నాయుడు, ప్రసాద్ పుష్పనాదం రెడ్డి జగన్మోహన్రావు మండలంలో ఉన్న తెలుగుదేశం సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.